హైదరాబాదు ఏడిషన్

HYDERABAD EDITION

ఉదయం *

హైదరాబాదు
మంగళవారం
21-10-1975

THE ANDHRAPATRIKA
Regd. H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 196
పుటలు : 4
వెల: 25 పైసలు

సూర్యహాస్ బ్రిలియన్టైన్ వాడండి
సూర్యహాస్ సెంట్సు కంపెనీ, పిఠాపురం.

దైవ దర్శనం
అసలైన దైవరహస్యాలు తెలుసుకోకుండా రోజు దైవపూజచేస్తే ఫలితం లేకపోగా, మానవరోజున కీడు కలుగుతుంది. దైవాజ్ఞపొందిన వారెందరో వారి ప్రియశిష్యులకు చెప్పిన అనేక దైవరహస్యాలు "దైవదర్శిని" పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీ భక్తిశ్రమలకు తగ్గ ఫలితాలతో మీ బాధల విముక్తి పొందండి. మూర్తిరచన. ధర రూ 10/- పోస్టేజి రూ 2/- దేశసేవ, ఏలూరు-2 అంబికా ప్రాస్తే. మీకోసం పుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

సామాజిక న్యాయంతో ప్రగతి: జాతీయం బాంకులకు సలహా

మణిపాల్, అక్టోబరు 20 : సమాజంలో అసమానతలు కూడా ప్రభుత్వరంగం బాంకులు అతి బలహీనవర్గాల వారికి, అలక్ష్యం చేయబడిన వర్గాలవారికి తమ సేవలు అందజేయవలసిందిగా ప్రభుత్వరంగం బాంకులను ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కోరారు.

నేడిక్కడ సిండికేట్ బాంక్ స్వర్ణోత్సవాలను ప్రారంభం చేస్తూ సామాజిక న్యాయంతో కూడిన ప్రగతి అనే మూల లక్ష్యాన్ని జాతీయం చేసిన బాంకులు సాధించగలగాలని సూచించారు. బాంకులు లేని, తక్కువగా వున్న ప్రాంతాలలో ఈ బాంకులు ఏర్పాటు అయి నిర్లక్ష్యం చేయబడిన రంగాలకు సేవ చేయాలని చెప్పారు.

బాంకింగ్ సేవలు లభింపజేయడంలో వ్యత్యాసాల సమస్యను కూడా పరిష్కరించాల్సి వున్నది. అంటే ప్రాంతీయ అసమానతలే గాదు, సమాజంలో భిన్నవర్గాల మధ్య అసమానతలు కూడా ప్రభుత్వరంగం బాంకులు 1969 లో ఇచ్చిన ఋణాలు రు. 441 కోట్లు, ఇప్పుడు ఇది రు. 1900 కోట్లకు పెరిగింది. ఇది మొత్తంమీద కనుపించే అసమానతలు పోల్చితే చాలినంతగా లేదు.

బాంకులు తమ ఖాతాదారులకు మరింత బాగా సేవ చేయాలి. కంప్యూటరు వెనుక వున్న మనిషికి ప్రాముఖ్యం పెరుగుతుంది. ఖాతాదారుల పట్ల బాంకు సిబ్బంది ఏమాత్రం నిరాదరణ చూపినా అది తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుంది.

సిండికేటు బాంకు అనుసరిస్తున్న క్రమానుగత, లక్ష్యకుద్ధి, విధానాన్ని మెచ్చుకున్నారు. ఈ బాంకులో డిపాజిట్లు 95 శాతం రు. 3500 లోపునే వున్నవని, ఇది సామాన్యుల బాంకుగా పేరు తెచ్చుకున్నదని అన్నారు. ఈ బాంకు ఇస్తున్న ఋణాలు కూడా రు. 10 వేలు లోపునే వుంటున్నవని చెప్పారు. 1969 లో నిధిత బాంకుల శాఖా కార్యాలయాల సంఖ్య 8 వేలు కాగా ఇప్పుడు 18700 దాకా పెరిగిందన్నారు. వాణిజ్య బాంకుల డిపాజిట్లు రు. 5 వేల కోట్లు లోపు నుంచి ఇప్పుడు రు. 13 వేల కోట్లకు పెరిగినట్లు తెలియజేశారు.

ఎస్. ఎస్. సి. పరీక్షకు రుసుంకట్టే గడువు

హైదరాబాదు, అక్టోబరు 20 : వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షకు రెగ్యులర్ అభ్యర్థుల ఫీజు కట్టడానికి గడువు క్రింది విధంగా నిర్ణయించారు.

ఆలస్య రుసుం లేకుండా నవంబరు 10 లోగా రు. 3 ఆలస్య రుసుంతో 17 లోగా, రు. 5 రుసుంతో 27 లోగా, రు. 10 రుసుంతో డిసెంబరు 8 లోగా కట్టాలి.

ప్రయివేటు అభ్యర్థులకు తేదీలు తరువాత ప్రకటిస్తారు.

భద్రతా మండలి ఆసియా స్థానం పోటీలో అనిశ్చిత స్థితి

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 20: భద్రతా మండలిలో ఆసియా స్థానానికి నిర్వహించబడిన వార్షిక వోటింగ్ ఫలితం గూడా యిదమిత్థంగా నిర్ణయం కాలేదు.

పాకిస్తానుకు 73 వోట్లుతోగా భారత దేశానికి 64 వోట్లు వచ్చాయి.

కొందరు ప్రతినిధులు ఎటూ వోటుచేయనందువల్ల యిప్పుడు విజయం సాధించవలసిన వ్యక్తి 90 వోట్లు సంపాదించుకొనవలసి వుంటుంది.

ఇంకొక వోటింగు యిప్పుడు జరుగుతున్నది.

సమితి సర్వప్రతినిధి సభాభవనంలో జరుపబడిన మొదటి వోటింగులో భారత పాకిస్తాన్‌లలో ఏ దేశానికి అధికృత చేకూరలేదు.

అందాలరాణి

విజయవాడ, అక్టోబరు 20 : స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్‌వారు నిర్వహించిన అందాలరాణి పోటీలో అందాలరాణిగా కుమారి దాయ (విజయవాడ) ఎన్నికైనారు. ప్రముఖ సినీనటి కుమారి వాణిశ్రీ అందాలరాణి కిరీటాన్ని అలంకరింపజేశారు.

ద్వితీయ బహుమతి మాంతీరావు (విజయవాడ), తృతీయ బహుమతి కె. సింధ్యారాణి (విజయవాడ) పొందారు. వీరికి కూడా కుమారి వాణిశ్రీ బహుమతులు అందజేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా విజయవాడ ఇన్నర్ వీల్ క్లబ్ వారు నేటి ఉదయం వెంకటేశ్వర థియేటర్‌లో మూడుగంటలసేపు, 'అందాలరాణి' ఫేషన్ పరేడ్, 'భారతీయ వధువు' అనే మూడు కార్యక్రమాలు నిర్వహించారు.

తొలుత క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి జంధ్యాల కామేశ్వరీ శంకరీ సదస్యులకు స్వాగతం చెప్పారు.

మొదట 'అందాలరాణి' పోటీలకు గోల్డ్‌స్టాట్ కంపెనీవారు ఆర్థికం సహకరించారు. ఈ పోటీలో 25 మంది పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతల సంఘానికి విని దర్శకుడు శ్రీ కె. నిత్యానంద్ అధ్యక్షుడు. ఈ సంఘంలో శ్రీయుతులు వి. వి. నరసింహారావు, హాసిన్ హాజారా, శ్రీమతి వసంత సంతానం, శ్రీమతి నిర్మలా రావులు సభ్యులుగావున్నారు. మెడిమిక్స్ కంపెనీ మేనేజరు శ్రీ సిద్ధయ్య అందాలరాణికి బంగారపు ఉంగరం బహూకరించారు.

ఆతర్వాత 'నిర్వాణబ్యూటిక్', (సికింద్రాబాద్) కంపెనీ ఆధ్వర్యాన ఫేషన్ పరేడ్, భారతీయ వధువు — ప్రదర్శనలు నిర్వహించబడినవి.

ఈ సందర్భంలో ప్రచురించిన పాప పిరిసు వేడ్యగాయని శ్రీమతి సుశీల ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాలను శ్రీమతి రాధా మురళీధర్, శ్రీమతి వైత్రి మంగరాజులు నిర్వహించారు.

పిల్లలకువిషమిచ్చి చంపి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

అమ్రేలి, అక్టోబరు 20 : సుమారు 35 ఏండ్ల వయసు గల ఒక నిరుద్యోగి తన నలుగురు కుమార్తెలకు విషమిచ్చి చంపి తాను కూడా చనిపోయాడు. ఆ పిల్లల వయసు 2—10 ఏండ్ల మధ్య వుంటుంది. ఈ విషాద సంఘటన బ్రహ్మాలాకా మోటా డెవాలియా గ్రామంలో నిన్ననే జరిగింది. ఇతని భార్య ఇదివరకే చనిపోయింది.

ఆ మ్మాయిలు నలుగురు ఈ సంఘటన జరగడానికి ముందు చక్కని దుస్తులు ధరించి, ముఖాన బొట్టు పెట్టుకుని తలలు దువ్వుకుని వున్నారు.

విద్యుత్, బొగ్గు రంగాలలో భారత్ బ్రిటన్‌ల సహకారం

లండన్, అక్టోబరు 20: బొగ్గు, విద్యుత్ రంగాలలో భారత్, బ్రిటన్‌ల మధ్య యిల్‌ధిక సహకారానికి అవకాశా లున్నాయి.

ఈ విషయమై భారత ఇంధనశక్తిశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ లుక్కడ బ్రిటిష్ ఇంధనశక్తిశాఖ మంత్రితోన చర్చలుజరిపారు.

తమ చర్చలు చాలా ప్రయోజనకరంగా, జరిగాయని, ఫలితంగా నిర్దిష్టమైన ఫలితాలు వుంటాయనుకుంటున్నామని శ్రీ పంత్ చెప్పారు. ఈ రెండు రంగాలలో బ్రిటీష్ నిపుణుల సహాయాన్ని భారత్ పొందగలదన్నారు.

శ్రీ పంత్ నిన్న బాన్‌కు బయలుదేరి వెళ్లారు.

పోలీస్ పటేల్ సర్పంచ్. మరో 19 మంది అరెస్ట్

బహ్రాబాదు, అక్టోబరు 20: చిల్మామర్గి గ్రామం సర్పంచ్, పోలీసు పటేలు మధ్య వైరం కొట్లాటవరకు దారి తీసినట్టు తెలుస్తున్నది.

గత మంగళవారం సర్పంచ్, మరో 19 మంది కర్రలతో పోలీసుపటేలు యింటిమీద దాడిచేశారు. ఇంట్లో వున్నవాళ్లనందరినీ కర్రలతో చితకబాదారు. ఈ కొట్లాటతో పోలీసు పటేలుకు, సింగప్పకు, మరో నలుగురు వ్యక్తులకు గాయాలు తగిలాయి.

సమావారం అందగానే సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ అహమద్ అలీఖాన్ కొట్లాట జరిగినచోటికి వెళ్లి పర్యవేక్షించి, అతని 19 మంది మనుషులను అరెస్టుచేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. (ఎ. ఎస్. ఎస్.)

నిరుద్యోగులైన డాక్టర్లకు గ్రామగ్రామాన ఒక ఆస్పత్రి

స్వకీయ విలేఖరి

మదనపల్లి, అక్టోబరు 20: రాష్ట్రంలో 1800 మంది శిక్షణపొందిన డాక్టర్లు నిరుద్యోగులై వున్నారు. గ్రామ గ్రామాన ఒక ఆస్పత్రి తెరచి రెండు మూడేళ్లలో వీరందరికీ ఉద్యోగం కలిపించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. అని గవర్నరు శ్రీ ఎస్. ఓబులరెడ్డి వెల్లడించారు.

మదనపల్లిలో యూనియన్ మిషన్ టి. బి. శానటోరియం చేరును 'ఆరోగ్య వరం వైద్య కేంద్రంగా' మార్చిన శుభ సందర్భంగా గవర్నరు ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

ఈ ఆస్పత్రి క్షయ రోగులకు ప్రత్యేకంగా సుమారు 60 ఏళ్లనుండి సేవ చేస్తున్నది. ఇప్పుడు ఈ ఆస్పత్రిలో జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, కార్డియో వాస్కులర్ సర్జరీ మొదలైన విభాగాలను కూడా ప్రారంభించారు.

ఈ శానటోరియం చుట్టూ ఎంతో చక్కని వాతావరణ ముంది. ఇందులో పనిచేసే డాక్టర్లు, శానటోరియం చేరు నిలబెడుతున్నారు. విదేశాలనుంచి కూడా ఇక్కడ వైద్యసహాయం కోసం రావడం ఒక విశేషం. కష్టాలలోవున్న మానవులకు క్రిస్టియన్ విజ్ఞప్తి చేస్తున్న సేవ అపారం. అలాగే రామకృష్ణవిషన్ కూడా తోడ్పడుతున్నది.

ఈ వైద్య కేంద్రం అభివృద్ధికి యింటింటికి వెళ్లి విరాళాలు పోగుచెయ్యవలసిన అవసరం వుంది. ప్రభుత్వం తరపున చెయ్యగలిగిన సాయం గురించి నేను ఆలోచిస్తాను—అని. గవర్నరు నిధి నుంచి రు. 500 విరాళం అక్కడికక్కడే శ్రీ ఓబులరెడ్డి ప్రకటించారు.

వెంటనే శ్రీ టి.ఎస్.రఘునాథరెడ్డి, దివేలు, డా. గోపాలరావు రు. 500, శ్రీ ఎస్. పి. రాధాకృష్ణ రు 116, శ్రీ ఆర్. నరసింహారెడ్డి రు 116, శ్రీమతి సి. ఎల్. నరసింహారెడ్డి రు 1000 విరాళంగా ప్రకటించారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎ. నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ శానటోరియం చేరు మార్చడంలో ప్రముఖపాత్ర వహించిన డా. పి. భాదుసు స్వాగతం చెప్పారు. డా. సోమశేఖర్ ప్రసంగించారు. శ్రీ టెలిస్ వందన సమర్పణ చేశారు.

ఇంటిపై దాడి: క్షమాపణకోసం కిస్సింజర్ అభ్యర్థన

న్యూయార్క్, అక్టోబరు 20: అమెరికా విదేశాంగమంత్రి డా. హెన్రీ కిస్సింజరు తనను క్షమించవలసిందిగా అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్‌ను కోరారు.

అట్లాంటాలో గతవారం నిక్సన్‌ను గురించి జరిపిన ఇంటర్వ్యూలో కొన్ని మాటలు అన్నందుకు శ్రీ కిస్సింజరు పైవిధంగా క్షమాపణను కోరారు. ఈ విషయాన్ని "న్యూస్ వీక్" వెల్లడించింది.

తంతి—తపాలా శాఖ ఈ నెల 20 న భారతీయ నృత్యాలపై విడుదల చేసిన 6 రంగుల తపాలా బిళ్లల ప్రతిరూప చిత్రాలు. భరతనాట్యం, ఒడిస్సీ, కథక్, కథకళి, కూచిపూడి, మణిపురి నృత్యాల బొమ్మలున్న యీ తపాలాబిళ్లలు వరుసగా 25 పైసలు, 50 పైసలు, 75 పైసలు, రు. 1., రూపాయి 50 పైసలు. రు. 2 లవి.

అల్పసంఖ్యాకవర్గాల విభాగం అవతరణ

హైదరాబాదు, అక్టోబరు 20: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సాయంత్రం గాంధిభవనంలో అల్పసంఖ్యాక వర్గాల విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ హరిజనులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలకు న్యాయం జరుగాలని ప్రధానిపూనిన టిక్షనను అక్షరాల అమలు చేయడానికి తమ ప్రభుత్వము, రాష్ట్ర కాంగ్రెసు కంకణము కట్టుకొన్నదని ప్రకటించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇల్లా చెప్పారు. "ఈ విభాగాన్ని ప్రారంభించడానికి నాకు సంతోషంగా ఉన్నది. రెండు మాసాల లోగా ఉర్దూ అకాడమీ ఏర్పాటుచేస్తున్నామన్న నిర్ణయాన్ని పునఃస్థిరం చేస్తున్నాను. రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, కేంద్రమంత్రి శ్రీ జగ్జీవనరాం సంహామేరకు ఈ అకాడమీ ఏర్పాటు అవుతోంది. రాష్ట్రపతి తెలుగు పుస్తకాలు ఉర్దూలోకి, ఉర్దూ పుస్తకాలు తెలుగులోకి అనువదిస్తే పరస్పర అవగాహన ఏర్పడుతుందని చెప్పిన మాటను మనం అమలు చేయాలి. ఢిల్లీలోకన్నా ఇక్కడ జరిగిన ముషాయిరా బాగున్నదని కేంద్రమంత్రి అన్నారు. ఒకరి విజ్ఞానాన్ని ఒకరు గ్రహించుకోగల్గాలి. ఉర్దూ అకాడమీ బాగాపనిచేసేట్టు మీరంతా తోడ్పడాలి."

"హిందూ ముస్లిం స్నేహతకు ఆంధ్రప్రదేశ్‌దే మొట్టమొదటి స్థానం. అట్టి స్నేహతను ఈ అకాడమీ ద్వారా వృద్ధి చేసుకోవాలి. మనల్ని నిర్లక్ష్యం చేస్తున్నారనే భావం అల్పసంఖ్యాకులకు రాకూడదు. పెద్ద మనుష్యుల ఒప్పందంలో తెలంగాణా ముస్లిముకే మంత్రి పదవి ఇవ్వాలని ఉండేది. అది రాయలసీమ, కోస్తా ముస్లింలకు కష్టంగా ఉండేది. అందువల్ల నా మంత్రివర్గంలో ఇటు అన్వారీగారిని, అటు అసిఫ్‌పాషాగారిని మంత్రులుగా తీసుకొని ఉభయ ప్రాంతాలవారి అభిప్రాయాలు మన్నించాను. ఇప్పుడు ఒప్పందం లేదనుకోండి. పబ్లిక్‌సర్వీస్ కమిషను అధ్యక్ష పదవి ఖాళీ వస్తే శ్రీ ఖాదర్‌ను వేశాను. శ్రీ గుజాల్ హైదర్ తరువాత ఆయనే అందులోకి వచ్చిన ముస్లిం. ఇప్పుడు సర్వీసుకమిషనులో ఒక ముస్లిం అధ్యక్షుడు, ఒక హరిజను, ఒక వెనుకబడిన వర్గంవారు, ఒక అగ్రవర్గం వారు సభ్యులు:

ఒకరు:— క్రయిస్తవులకు లేదు.

ముఖ్యమంత్రి:— తొంబై కులాల్లో నాల్గు కులాలకే ప్రాతినిధ్యం ఉన్నది. మా కులానికే లేదు. (నవ్వు) హిందూ, ముస్లిం భేదము లేకుండా ప్రతిభ ఉన్నవారికే స్థానం కల్పించాలి. శాసనసమండలి ఉపాధ్యక్షులు, శాసన సభ ఉపసభాపతి ముస్లింలే. గవర్నమెంటు ప్లీడర్లలో గూడా ముస్లింలకు నేను ప్రాతినిధ్యం ఇచ్చాను. జిల్లాల్లోగూడా పబ్లిక్ ప్రాసిక్యూటరు, గవర్నమెంటు న్యాయవాదులు నియామకంలో వారికి న్యాయం చేయాలని, ఉత్తర్వు ఇచ్చాను. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు హరిజనులు, గిరిజనులు, అల్ప సంఖ్యాకులు సంతృప్తిగా ఉన్నారా అని ప్రధాని అడుగుతారు, నేను అవునని చెప్పగల్గుతున్నాను. మంచి వాతావరణాన్ని మత సామరస్యాన్ని మనం వృద్ధి చేసుకోవాలి. జిల్లావారిగా అల్పసంఖ్యాక విభాగాలు జిల్లా కాంగ్రెసులు ఏర్పాటు చేసుకోవాలి. మీరంతా బాగా పని చేసి ప్రజాసేవ ఉత్సాహంగా చేయడానికి నడుం కట్టుకోవాలి. (దీర్ఘ హర్షధ్వానాలు)

ముఖ్యమంత్రి పూర్వ ఉప ముఖ్యమంత్రి కీ. శే. కె. వి. రంగారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు పూర్వాధ్యక్షులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ చిత్రపటాలను ఆవిష్కరించారు.

సమాజేశానికి అధ్యక్షత వహించిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ ఈ విభాగం చక్కగా, ఉత్సాహంగా, పని చేయగలదనే ఆ కాంక్షను వెల్లడించారు. అల్ప సంఖ్యాక విభాగ సమావేశకర్త శ్రీ కమాలుద్దీన్ స్వాగతం ఇచ్చారు. అభినందనలతో సభ ముగిసింది.

ప్రధాని 20 సూత్రాల కార్యక్రమంలోను, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలోను సభవారు విశ్వాసం వెల్లడిస్తూ తీర్మానించారు.

యస్. టి. ఎ. క్రొత్త అధ్యక్షుడుగా రామేశన్

హైదరాబాదు, అక్టోబరు 20. రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ యస్. రామేశన్ రాష్ట్ర రవాణా సంస్థ (యస్. టి. ఎ.) అధ్యక్షుడుగా నియమింపబడ్డారు.

తమిళనాడులో ఉభయ కాంగ్రెస్‌ల విలీనానికి విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 20: తమిళనాడులో ఉభయ కాంగ్రెసుపార్టీలు విలీనం కావాలని, దీనిని సాధించేందుకు ఉభయ పక్షాల నాయకులు హృదయపూర్వకంగా సహకరించాలని రాష్ట్ర స్వాతంత్ర్యయోధుల సమావేశం కోరింది.

1974 లో పాండిచేరి ఎన్నికల సందర్భంలో 'ఉన్నది ఒక్కటే కాంగ్రెస్' అని స్వర్గీయ కామరాజ ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించి, జాతీయ స్థాయిలో ఉభయకాంగ్రెస్ పార్టీల విలీనానికి యిది నాంది అని, కామరాజు పూరిచేయని యీ పనిని పూర్తి చేయడం దేశభక్తిగల ప్రతి ఒక్కరి విధి అని యీ సమావేశం పేర్కొన్నది. రాష్ట్రంలో పర్యటించి, జిల్లాల్లో సభలు జరిపి ఉభయ కాంగ్రెస్‌ల విలీనాభిప్రాయమును ప్రచారంచేసేందుకు శ్రీ టి. రాజగోపాలన్ కన్వీనరుగా ఏడుగురు సభ్యులతో ఒక సంఘమును ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది.

శ్రీ కామరాజు చనిపోవడంతో, ధేశ్రీ బలందక్ విశ్వాసమును చూరగొంటున్న ఏకైక నాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధియేనని గనుక పాతకాంగ్రెసువారు శ్రీమతి గాంధి న్యాయబలమును అంగీకరించాలని, ఉభయ కాంగ్రెస్‌ల విలీనాన్ని సాధించేందుకు రాష్ట్రంలోని స్వాతంత్ర్యయోధులు ప్రతిజ్ఞ బూనాలని ఈ సమావేశంకోరింది.

నిన్న జరిగిన యీ సమావేశం శ్రీ కామరాజు స్మృతికి సంతాపమును వెల్లడిస్తూ తీర్మానించింది.

పాత కాంగ్రెస్ వైఖరి: పొన్నప్ప నాడార్ వివరణ

స్వర్గీయ కామరాజు చేసినట్లుగానే, దేశాభ్యుదయ ప్రణాళికను తమ పార్టీ బలపరుస్తూనే వుంటుందని, కామరాజు సూత్రాలను అనుసరిస్తూనే వుంటుందని శాసనసభ పాత కాంగ్రెస్ పక్షం నాయకుడు శ్రీ ఆర్. పొన్నప్పనాడార్ నిన్న నాగర్‌కోయిల్‌లో చెప్పారు. ఈయన పార్టీ భవిష్యత్ విధానమును గురించి పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఏర్పాటైన పార్టీ కమిటీ సభ్యుడు కూడా.

గాంధేయ సిద్ధాంతాలపై సామ్యవాద సమాజాన్ని సాధించేందుకు కామరాజు అనుచరులు కృషిచేయాలని, శ్రీ కామరాజు చనిపోవడానికి ముందురోజు ఆయనతో తాము చర్చలు జరిపామని, నవంబరులో ఇందిరాగాంధిని కలుసుకోదలచినట్లు శ్రీ కామరాజు తమతో చెప్పారని శ్రీ పొన్నప్పనాడార్ తెలియజేశారు.

ఒరిస్సా మంత్రివర్గం విస్తరణ

భువనేశ్వర్, అక్టోబరు 20 : నేడు యిద్దరు కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయటంతో ఒరిస్సా మంత్రివర్గం సంఖ్య అయిదు నుంచి ఏడుకు పెరిగింది. వీరు : శ్రీ రామచంద్ర ఉల్కా, శ్రీ గంగాధర్ మహాపాత్రా.

గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్, కొత్త మంత్రుల చేత అధికార రహస్య గోపన ప్రమాణాలు చేయించారు.

అంతరిక్షంలో ఆర్నెల్లు పూర్తిచేసిన ఆర్యభట్ట

బెంగుళూరు, అక్టోబరు 20 : భారత దేశం ప్రయోగించిన తొలి ఉపగ్రహం ఆర్యభట్ట అంతరిక్షంలో ప్రదక్షిణలు చేయడం మొదలుపెట్టి ఆరునెలలు పూర్తయింది. ఆర్యభట్ట తన లక్ష్యాలలో దాదాపు ఎనభై శాతం లక్ష్యాలను విజయవంతంగా నెరవేర్చినట్లు భారత వైజ్ఞానిక ఉపగ్రహ పాలకుడైరక్టరు ప్రొఫెసరు యు. ఆర్. రావు ప్రకటించారు.

ఆయన పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూతన ప్రాజెక్టు సువిజయవంతంగా నిర్వహించడం దీనిలో నేర్చుకున్న పాఠాలు, సంపాదించిన విజ్ఞానం సాంకేతిక రంగంలో స్వావలంబనకు భారత్ సాధిస్తున్న అభివృద్ధిలో మైలురాళ్లని పేర్కొన్నారు.

ఉపగ్రహం తాను నిర్వహించవలసిన విధులలో ఒక దానిని రెండోసారి ప్రదక్షిణ చేస్తున్నప్పుడే నిర్వర్తించిందని, ఇది ఎక్స్‌రే, నక్షత్ర శాస్త్రానికి సంబంధించిన పరిశోధన అని ఆయన చెప్పారు. సూర్యునికన్న శక్తివంతమైన ఎక్స్‌రే కిరణాలను ప్రసరింపజేసే వస్తువులున్నాయని, ఇది తనశక్తిని ఎక్స్‌రే కిరణాల రూపంలో పంపుతాయని ఆయన తెల్పారు. ఎక్స్‌రేకు కారణభూత మైన అట్టి వస్తువొకటి కర్కాటక రాశిలో వున్నదని, ఇది చిన్న న్యూట్రాన్ నక్షత్రమని భావించబడుతున్నదని ఆయన చెప్పారు. ఈ నక్షత్రం వ్యాసం దాదాపు పది కిలోమీటర్లు.

ఆర్యభట్ట ఎక్స్‌రే కిరణాలను ప్రసరింపజేసే మరికొన్ని వస్తువులనుకూడా కనుగొన్నదని, వీటిలో కొన్ని తెలిసినవేనని, మిగతా వాటిని జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతున్నదని డాక్టర్ రావు తెలియజేశారు.

ఏప్రిల్ 21 న అమెరికా ఉపగ్రహ ఏరియల్ కనుగొన్న ఎక్స్‌రే వస్తువును ఆర్యభట్టకు కనబడలేదని, ఇది ఆ వస్తువు ఏ స్థాయిలో ఎక్స్‌రే కిరణాలను ప్రసరింపజేయగలదో ఆ గరిష్టపరిమితిని నిర్ణయించడంలో సాయపడగలదని ఆయన వివరించారు.

ఎక్స్‌రేకు సంబంధించి ఇంతవరకు పరిశీలించబడిన విషయాలను ఒక అంతర్జాతీయ జర్నల్‌కు ప్రచురణార్థం పంపిస్తున్నట్లు ఆయన చెప్పారు.

గిరిజనాభివృద్ధి ఉప ప్రణాళికకు రు. 123 కోట్లు: శ్రీ భాట్టం వెల్లడి

ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : గిరిజనాభివృద్ధికి సంబంధించిన ఉపప్రణాళికను సవరించి ప్రణాళికా సంఘానికి ఇటీవలనే పంపామని ఈ ప్రణాళికకు రు. 123 కోట్లు ఖర్చవుతుందని సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ వెల్లడించారు.

"ఈ ఏడాది నుంచి క్రొత్తగా మూడు గిరిజనాభివృద్ధి ఏజన్సీలు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోను, నుపాబాద్‌నగరు జిల్లాలోను ప్రారంభం కాగలవు. కేంద్రాన్ని రు. 30 లక్షల సహాయం అర్థించాము. విశాఖ, ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాద్ జిల్లాలలో ప్రస్తుతం పనిచేస్తూ వున్న నాలుగు గిరిజనాభివృద్ధి ఏజన్సీలకు రు. 2 కోట్లు సహాయం కావాలని కూడా కోరాము.

ఇప్పుడు పంపిన ఉపప్రణాళిక ననుసరించి 5వ ప్రణాళికాంతానికి 242 వేల ఎకరాలు మధ్యతరహా సాగు క్రిందకు, 72 వేల ఎకరాలు విస్తరహా సాగు క్రిందకు తీసుకురావాలని నిర్దేశించబడింది."

"గిరిజన ప్రాంతాలలో 2407 కి.మీ. పొడవున క్రొత్త రోడ్లు వేయాలని, ఇప్పుడున్న 1754 కి.మీ. నిడివి గల రోడ్లను మెరుగుపరచాలని సంకల్పించబడింది. ఇందుకు రు. 24 కోట్లు 74 లక్షలు ఖర్చవుతుంది. రాష్ట్ర రహదార్ల—భవనాల శాఖ గిరిజన ప్రాంతాలలో రు. 12 కోట్లు ఖర్చుతో 1250 కి.మీ. పొడవున గల రోడ్లను మెరుగుపరచడానికి ఒక బృహత్ పథకం రూపొందించింది."

ఇటీవలే ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు దేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ వోరా మోహతాకు లేఖ వ్రాస్తూ రు. 986 లక్షల ద్రవ్య సహాయం అందజేయవలసిందిగా కోరారు."

రాష్ట్ర గిరిజన సహకార సంస్థను ఒక కేంద్ర బ్యాంకుగా గుర్తించి నిరాకరిస్తూ రిజర్వు బ్యాంకు తీసుకున్న నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. ఇది గిరిజనులకు నిధులు సమకూర్చడానికి ఆటంకం కలిగిస్తున్నది. ఈ సంస్థకు సాలీనా రు. 40 లక్షల సరఫరా అవకాశం చేయి జారిపోయింది. సరఫరా—మార్కెటింగు సౌకర్యాల విషయంలో రిజర్వు బ్యాంకు చేసిన సూచనలు పాటిస్తే అసలు ఈ సరఫరా కల్పన రంగం నుంచి ఈ సంస్థ పూర్తిగా తప్పుకోవలసి వస్తుంది.

54వ ఏట 28వ బిడ్డ

ఎన్‌బసీనా, అక్టోబరు 20 : సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు మార్షల్ జీన్ బెడెల్ బోకస్సాకు కుటుంబ నియంత్రణలో బొత్తిగా నమ్మకం లేదు.

భారత దేశం సమరస భావంతో సమైక్యంగా సౌష్టవంగా పెంపొందాలంటే, జనాల సంఖ్య పెరగాలని ఆయన నిశ్చితాభిప్రాయం. ఈ విషయాన్ని బుజువు చేయడానికి నడుం కట్టినట్లోకస్సా నిన్న తనసంతానాన్ని 28కి పెంచగలిగాడు. 54 ఏళ్ళ మార్షల్‌కు నిన్న ఒక అబ్బాయి పుట్టాడు. ఇప్పుడాయన కొడుకుల సంఖ్య 12. కూతుళ్ళ సంఖ్య 16. ఈ లెక్కలు అధికారికమైన కుటుంబానికి సంబంధించినవి. మాత్రమే.

సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌కు యావజ్జీవ అధ్యక్షుడైన మార్షల్ బోకస్సా నిన్న ఒక టెలివిజన్ ప్రసంగంలో జనాభా విషయంలో తనకు గల అభిప్రాయాలను వివరించారు. ఆయనవయస్సు 54.

గోదావరి జలాల పంపిణీ

24 న మధ్య ప్రదేశ్ - ఆంధ్ర ప్రదేశ్ అధికార్ల మధ్య చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20 : గోదావరి జలాల పంపిణి విషయమై మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ఈనెల 24వ తేదీన భోపాలులో చర్చలు జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే ప్రతినిధి వర్గంలో ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ సి. ఆర్. కృష్ణస్వామి రావుసాహెబ్, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఎం. గోపాలకృష్ణన్, ఈఎన్ ఇంజనీరు శ్రీ భాగవతుల గోపాలకృష్ణమూర్తి ప్రభృతులు వుంటారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు సచివాలయంలో పత్రికా విలేకరులకు ఈ విషయం తెలియజేస్తూ, రెండు రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రతిపదికగా అధికార్ల స్థాయిలో ఈ చర్చలు జరుగుతాయన్నారు.

గోదావరి జలాల ఒప్పందాలను గూర్చి చర్చించేందుకు 23వ తేదీన ఢిల్లీలో జరుగనున్నసమ్ముఖ్యమంత్రుల సమావేశం వాయిదా పడిన విషయం తెలిసినదే

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనం. ఆశ్వయుజబహుళ పాడ్యమి 1975 అక్టోబరు 21 మంగళ వారం. బహుళ పాడ్యమి వ. 12—39 అశ్విని ఉ. 7—52 వర్జ్యం, సా. 6—24ల 8—09కు.

1975 అక్టోబరు 22 బుధవారం. బహుళ విదియ వ. 2—24, భరణి వ. 10—12, వర్జ్యం రా.11—11ల 12—55కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవరయప్రియంబు తన మనంబునకగుదా
నొరులకు నవి సేయకునికి
: రాయణము పరమధర్మవథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీరాక్షసనం. ఆశ్వయుజ బహుళపాడ్యమి మంగళవారం.

ధాన్యం సమస్య

ప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరకు తగ్గకుండా రైతులవద్ద నిల్వవున్న ధాన్యాన్ని కొనసించగలమని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ చొక్కారావు మొన్న గుడివాడ సభలో హామీ ఇవ్వడం సముచితంగానేవుంది. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా డెల్టా జిల్లాలలో ఇప్పుడు రైతులవద్ద పాతధాన్యం కొంత నిల్వవుండటమేగాక త్వరలో కొత్తపంట కూడా చేతికి రాబోతున్నది. వెనుకటి నిల్వలు విడుదలకాక, కొత్త పంట అమ్ముడుపోయే దారికనిపించక అవసరంకొద్దీ తెగనమ్ముకోవలసి వస్తుందేమోనని భయపడుతున్న ధాన్యం ఉత్పత్తిదారులకు, వ్యవసాయమంత్రి హామీ కొంత ఊరట కలిగిస్తుందనడంలోసందేహం లేదు.

అయితే రైతులవద్ద మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏ విధంగా కొనదలచిందో, అందుకు చేస్తున్న ఏర్పాట్లేమిటో వ్యవసాయమంత్రి వివరించలేదు. అక్కడక్కడా ఏవో కొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి, వాటి ద్వారానే పని జరిపించాలని చూస్తున్నదేమో తెలియదు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడంగాని, ప్రయివేటు వర్తకుల అవసరం లేనట్లుగా కేవలం ఈ కేంద్రాలద్వారానే మిగులు ధాన్యం యావత్తు కొనుగోలు చేయడంగాని సాధ్యమా అన్న సందేహం కలుగకమానదు.

ఇంతవరకు రైతులవద్ద ఎంత మిగులు ధాన్యం ఉన్నా, ప్రభుత్వ పక్షాన, తమపక్షాన ప్రయివేటు వర్తకులు, మిల్లర్లుకొంటూ వచ్చారు. అవసరాన్నిబట్టి గిరాకీనిబట్టి రైతుకు గిట్టుబాటైన ధర కూడా లభిస్తూ వుండేది. ఇప్పుడు పరిస్థితి తారుమారైనప్పుడు ఎగుమతులకు అవకాశంలేక, రాష్ట్రంలో కూడా రవాణా నిర్బంధాలు వుండటంచేత, మిల్లర్లు పాతసరుకు విడుదలకాక కొత్తది కొనలేని పరిస్థితి ఏర్పడిన కారణంగానే రైతుకు ధాన్యం నిల్వల సమస్య ఏర్పడింది. గుడివాడ సభలో కొందరు సూచించినట్లు, మిల్లర్లవద్దవున్న నిల్వలు విడుదలయ్యే అవకాశం కనిపిస్తే రైతు సమస్యకూడా దానంతటదే పరిష్కారమౌతుంది. ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రం కనుక, కేంద్రం నిల్వ కివ్వవలసినదీ, రాష్ట్రం అవసరాలకు కావలసినదీ వుంచుకుని తతిమ్మా మిగులు సరుకు ఎగుమతికి ప్రయత్నించడంలో దోషం లేదు. ఈ విషయంలో కేంద్రాన్ని ఒప్పించగలిగితే, ఇప్పటి ఏర్పాటుకు భిన్నంగా మిగులు ధాన్యంకొనుగోలుకు తామైతే ఏర్పాట్లు చేయవసిన అవసరం రాష్ట్రప్రభుత్వానికికూడా వుండదు.

1857 సిపాయి తిరుగుబాటు గురించి కొత్త చరిత్ర

కురుక్షేత్రం, అక్టోబరు 20: బ్రిటిష్ వారిపై 1857 లో సిపాయిలు జరిపిన తిరుగుబాటు ఆ ఏడాది మే 10 వ తేదీన అంబాలాలో ప్రారంభమైందని, అందరూ అనుకుంటున్నవిధంగా మీరట్‌లో కాదని కురుక్షేత్ర విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగానికి చెందిన డాక్టర్ కె. సి. యాదవ్ ఇటీవల ప్రచురింపబడిన తన పుస్తకం 'హర్యానాలో స్వాతంత్ర్యోద్యమం'లో పేర్కొన్నారు.

అంబాలా 1857 మే 10 వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిదిగంటలవేళ తిరుగుబాటు ప్రారంభింపబడిందని, మీరట్‌లో తిరుగుబాటు ప్రారంభం కావడానికి సుమారు తొమ్మిది గంటలు ముందే ఇది జరిగిందని ఆయన తెల్పారు. అంబాలాలోని 6 వ జాతీయ పదాతిదళం మూకఉమ్మడిగా తమ బ్యారాక్స్ నుండి రెజిమెంటల్ ఆయుధశాలకుకదలి వెళ్లిందని, అందులోపే ఆయుధాలనుతీసుకున్నదని, తమ బ్రిటిష్ అధికారులను అరెస్టు చేసిందని ఆయన వ్రాశారు. అంబాలలో వుంచబడిన మరో భారతీయ రెజిమెంటు 5 వ జాతీయ పదాతిదళం కూడా వారి మార్గాన్ని అనుసరించింది.

అయితే 5 వ జాతీయ పదాతిదళంలోని కాంసింగ్ అనే సిపాయి తన దేశస్థులు చేసుకున్న సభలకు గురించి బ్రిటిష్ అధికారులకు ముందే సమాచారాన్ని అందించాడు. ముసల్మానులు, హైందవులు, బ్రిటిష్‌వారు తమ సొంత విషయంలో జోక్యం కలిగించుకుంటున్నట్లుగా భావించి దానిని ప్రతిఘటించాలని గట్టి నిశ్చయించారని, ఈ విషయంలో ముసల్మానులు, హైందవులు ఏకమత్యంలో వున్నారని, తదుపరి వారంలో రక్తపాతం జరుగుతుందని, సిపాయిలు తిరుగుబాటు జరుపుతారని ఈ సిపాయి తెలియజేశారుడు.

అందువల్ల బ్రిటిష్‌వారికి సిపాయిల సభకాల గురించి ముందే తెలుసునని, అందువల్ల పరిస్థితి చెడుతోందనడానికి వారు తగు చర్యలు తీసుకున్నారని, ఆ కారణంగా వారు సిపాయిల తిరుగుబాటును సునాయాసంగా అణిచి వేయగలిగారని, కాని కొంత కాలం వరకు మాత్రమే వారు సిపాయిలను అణచి పుంచగలిగారని డాక్టర్ యాదవ్ తెల్పారు. అంబాలా సిపాయిలు మీరట్ సిపాయిలు వెళ్లినట్లు మే 10 వ తేదీకి ఢిల్లీని చేరుకోలేక పోయారు.

మే 10 వ మీరట్‌లో జరిగిన తిరుగుబాటు కేవలం యాదృచ్ఛికం అని డాక్టర్ ఎన్. ఎన్. సేన్ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని డాక్టర్ యాదవ్ ఖండిస్తున్నారు. "అదే రోజున అంబాలా సిపాయిలు ఎందుకు తిరుగుబాటు చేశారు? ముందుగా ఆలోచించి వేసుకున్న పథకం ప్రకారమే ఈ తిరుగుబాటు జరిగింది. మీర్జా ఘాలిబ్, సర్ జాన్‌లారెన్స్, బహదూర్ షా చక్రవర్తి వైద్యుడు అప్పా సుల్తాన్ వంటి ఢిల్లీ, పంజాబులో నడిచిన వ్యవహారాలను గురించి క్షుణ్ణంగా తెలిసిన ప్రముఖులు తెల్పిన చారిత్రక విషయాలు ఈ వాదానికి మరింత బలాన్ని ఇస్తున్నాయి" అని వారు వ్రాశారు.

కాన్సర్ నివారణ చికిత్స: అమెరికాలో భారత శాస్త్రజ్ఞుని పరిశోధన

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రమందలి శాన్ యాంటోనియో నగరమందలి ఒక చిన్న శాస్త్రీయ పరిశోధనాలయములో మనదేశపు శాస్త్రజ్ఞుడైన డాక్టర్ జి. రావు నూలుగారు ప్రధాన పరిశోధకులుగాను అధ్యక్షులుగాను పని చేయుచున్నారు.

నాలుగు సంవత్సరాలుగా జరుపుచున్న వీరి నిర్విరామ కృషి ఫలితంగా ఒక మూలికా సంయోగ ఔషధం రూపొందింపబడింది. అది కాన్సర్ నివారణకు ఉపయోగిస్తుందని చెబుతూ డాక్టరు నూలుగారు "ఈ సంయోగ ఔషధం కొన్ని రకాల కార్సినోమా సార్కోమా మరియు ల్యూకెమిక్ కాన్సర్ల కణాల పెరుగుదలను పూర్తిగా నివారిస్తుంది. పైగా దీనివలన వచ్చే హానికరమైన అనుబంధగుణాలేవీ కానరాలేదు. ఆరోగ్యముగా ఉన్న కణజాలము దీనివలన దెబ్బతినదు" అన్నారు.

ఈ ఔషధము దక్షిణ అమెరికాలో లభించు 33 మూలికల సంయోగము. అందులో ముఖ్యముగా ఉపయోగించే ఒక మూలిక పేరు రహస్యముగా ఉంచబడుతున్నది. ఈ మూలిక పూర్వము నుండి ఉపయోగింపబడుచున్నదే. 1960 లో కాలిఫోర్నియాలోని నిల్బర్ట్ హెర్గుసన్‌గారిచే కషాయ రూపముగా తెలుసుకోబడి ఉత్తర దక్షిణ అమెరికాల వైద్యులచే ఈ మూలిక మందుగా వాడబడినది. కాన్సరు వ్యాధి మునిరి మరణించుటకు సిద్ధముగానున్న రోగులపై దీనిని ప్రయోగించి పరీక్షించగా వారిలో 1971 సంవత్సరం నాటికి కొంతమంది సజీవంగాను సుఖముగానున్నారు. దురదృష్టవశాత్తు అప్పటి అర్థిక మాంద్యముచే ఈప్రయోగాలు విరమింపబడెను. 1963 వ సంవత్సరములో మానవులపై ఇట్టి పరీక్షలను నిషేధిస్తూ శాసన సభ చట్టము చేయుట రోగులపై పరీక్షలు ఆపివేయవలసివచ్చెను. ఒక మందును పరుసగా జంతువులపై వాడి దాని ఫలితాలు రుజువైతేనేగాని దానిని మానవులపై ప్రయోగించుటకు ప్రభుత్వము అనుమతించదు. కానీ యీ చట్టమును మెక్సికోలో అమలు జరుపుటలేదు. ఈ మందును గూర్చి దక్షిణ అమెరికాలోని ఇతర దేశాలలో కూడా పరీక్షలు జరుగుచున్నవి.



డా. నూలు జగ వీరభద్రరావు

ప్రస్తుతం శాన్ యాంటోనియోలో జరుపుచున్న పరిశోధనా ఫలితాలను గురించి శ్రీ డాక్టరు నూలుగారు — 'ఇంతవర్కు ముందువాడిన ఔషధములకంటె నేము వాడుచున్న యీ మూలికా సంయోగము ఎక్కువ శుద్ధి చేయబడినది. దీనిపై మాకు వచ్చిన పరీక్షా ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నవి. మానవాళికి వచ్చు కాన్సరుపై జరుపు నిర్విరామ సంగ్రామములో మరొక ఆయుధముగా దీనిని రూపొందింపవచ్చునని అనుకొంటున్నాను—" అన్నారు. యీ మూలికా పరిశోధనాలయమునకు సంబంధించిన బ్లెనెట్ రీసెర్చీ ఫౌండేషను అధికార్లు ప్రభుత్వ ఔషధ పరిపాలనాధికారుల నుండి అనుమతిని పొందగనే మానవులపై పరీక్షలు జరిపి వాటి సరిణామాలను తెలుసుకునేందుకు ఎక్సరే క్రిస్టల్‌గ్రఫీ పరీక్షలూ, పేటెంటు దరఖాస్తులూ జరుపుటకై సిద్ధముగా యున్నారు.

(ఇంకా వుంది)

డాక్టరుల బాధ్యతలు

ఆర్యా! 17.9.75 తేదీ గల మీ పత్రికలో యు. కె. నుండి ఒక పాటకుడు రాసిన ఉత్తరం చదివాక 1.10.75 పత్రికలో పాటి రంగారావుగారు రాసిన ఉత్తరం చదివాక ఈ లేఖ రాస్తున్నాను.

ఆ మధ్య మన రాష్ట్ర ఆరోగ్య మంత్రిగారు చెప్పిన దాన్నిబట్టి మన ప్రభుత్వానికి ఒక్కో డాక్టర్ తయారు కావడాన్కి లక్ష రూపాయలు ఖర్చవుతూంది. ప్రభుత్వం ఒక్కో డాక్టర్ మీద ఎందుకింత ఖర్చు పెడుతోంది.? వాళ్ళంతా డాక్టర్లు అయ్యాక ఈ దేశపు ప్రజానీకానికి సేవ చేస్తారనే కదా?..... చివరకు ఏం జరుగుతోంది? డిగ్రీలు పొందిన ప్రతివారు విదేశాలు వెళ్ళిపోడాన్కి ప్రయత్నిస్తున్నారు?.....అందులో కొంత మందైనా సఫలీకృతం అవుతున్నారు..... ప్రతి బాలుడికీ—చిన్నప్పుడు తలిదండ్రులు ఏం చెప్తున్నారు....."నువ్వు పెద్ద డాక్టరువి కావాలి—ఫారిన్ వెళ్ళాలి—డబ్బు సంపాదించాలి?"— అంతేకాని నువ్వు డాక్టర్వ్‌కావాలి—పేద పాదలకు వైద్యం చేయాలి—మానవతా దృష్టితో సేవ చెయ్యాలి అని ఏ తలిదండ్రులు చెప్పడం లేదు. అసలు అక్కడ్నుంచి మార్పు రావాలి...పిల్లల్లో జాతీయతాభావం ఈ దేశం మీద, ప్రజల మీద అభిమానం కలిగించాల్సిన బాధ్యత పెద్దల మీదే వుంది..

ఇక పోతే 'బ్రెయిన్ డ్రెయిన్' అనే సమస్య మన కెంత కాలంగానో వుంది. విదేశాలకు వెళ్లేవాళ్ళను అరికట్టడాన్కి సరియైన చర్యలు ఆలోచించి ప్రభుత్వం సత్వరం తీసుకోవాలి.....

విదేశాలకు వెళ్ళగా మిగిలిన డాక్టర్లలో చాలా మంది పట్టణాల్లోను, నగరాల్లోను మాత్రమే వైద్యం చేస్తున్నారు. దానికి కారణాలు అనేకంవున్నాయి.

మరి మనదేశపు పెన్నెముకలైన పల్లెల సంగతి, పల్లెవాసుల సంగతి పట్టించుకునే దెవరు?

వాళ్ళకు వైద్యం అక్కర్లేదా? వాళ్ళు రోగాలతో బాధ పడాల్సిందేనా? ఇప్పటికీ వైద్య సదుపాయం లేని పల్లె లెన్నో వున్నాయి.....? నిజంగా ఇది ఒక పెద్ద సమస్యే.....కదా? మరి పరిష్కారం.... ఈ విషయంలో పెద్దలు, ప్రభుత్వము ఆలోచించి ఏవైనా గట్టి చర్యలు తీసుకోవాలి.

వీరభద్రరావ్ నమ్మి, 4—5—377 సుల్తాన్ బజారు, హైదరాబాద్—500001.

రైళ్ల ఏర్పాటు

ఆర్యా! నవంబరు ఒకటవతేదీ నుండి పూరి—తిరుపతిల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టే ఆలోచన ఉన్నట్లుగా దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారుల ప్రకటనవల్ల తెలుస్తోంది. ఈ రైలును గుంటూరు మీదుగా మళ్లించే వీలు ఉన్నదేమో ఆలోచించవలసిందిగా పై అధికారులను కోరుతున్నాను. ఆ విధంగా మళ్లించే ఎడల వాల్తేరు—గుంటూరుల మధ్య సరాసరి ప్రయాణ సౌకర్యం కలుగుతుంది.

ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టబడిన విజయవాడ—గుంటూరు—తెనాలి సర్క్యులర్ రైలు గుంటూరు—విజయవాడల మధ్య కొన్ని పాసింజరు రైళ్ళ రద్దుకు కారణమైనది. సాయంత్రం 4.20 వి.లకు గుంటూరు నుండి బయలుదేరే 493 గుంటూరు—మచిలీపట్నం పాసింజరుబండి రద్దు చేసినందువలన ప్రయాణికులు ఏంతో అసౌకర్యానికి గురి అవుతున్నారు. ఈ రైలు విజయవాడవద్ద చాలా ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు కనెక్టింగ్ రైలుగా ఉండి ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉన్నది. ఈ రైలును రద్దు చేసినందువలన ప్రయాణికులు ఎన్నో బాధలకు గురి అవుతున్నారు. కావున దక్షిణ మధ్య రైల్వే అధికారులు వచ్చే సంవంబరు ఒకటవ తేదీ నుండి ఈ రైలును తిరిగి ప్రవేశపెట్టవలసినదిగా కోరుతున్నాను.

బందా రామమోహనరావు, లెక్చరర్ హిందూ కాలేజి, గుంటూరు.

బాంకు పాస్‌బుక్కులో ఫోటో

ఆర్యా! బాంకులలో ఎక్కువుంట్లు ఉండే వారికి ఫోటోలు కూడా అతికించిన పాసుల బుక్కులు పెడితే సంతకాలు క్రమంగామారినా ఇబ్బందిఉండదు.

టి. సత్యనారాయణరావు, టి. యన్—2, హెచ్. వి. ఎస్. ఆవెడి, పి. కో. 60054

గుంటూరునకు బస్సులు

ఆర్యా! తెనాలి పట్టణము నుండి గుంటూరునకు అనేక బస్సులు చాలా రద్దీతో పోవుచు సుమారు 5 వేల జనాభా గల్గిన మా గ్రామమైన అంగలకుదురులోను, జాగర్లమూడిలోను బస్సులు ఆపుట లేదు. ఆపినను ప్రయాణికులను ఎక్కించుట లేదు. కావున గుంటూరు పోవలసంటే మా గ్రామములో పొరుగు గ్రామముల నుండి వచ్చినవారు గంటర తరబడి ఆగవలసి వచ్చుచున్నది. కావున దయచేసి ఆర్. టి. సి. (గుంటూరు) వారు మా దగ్గరరోగల పెద్ద గ్రామమైన పలివేరు నుండి గుంటూరునకు మా గ్రామము మీదుగా ఒక బస్సును ప్రవేశపెట్టి నచో యిటు గుంటూరు పోవుటకు, తెనాలి నుండి పలివేరు పోవుటకు యిచ్చట బస్సులు ఆపుట లేదు గనుక పలివేరు పోవుటకు చాలా సౌకర్యముగా ఉండుటయేగాక ఆర్. టి. సి. వారికి అధిక లాభములు రాగలవు. త్వరలో గుంటూరు—పలివేరు బస్సును ప్రవేశపెట్టవలసినదిగా కోరుచున్నాను.

అలపాటి సుందరశేఖరరావు, అంగలకుదురు గ్రామము, తెనాలి తాలూకా.

శ్రోతల కోర్కెలు

ఆర్యా! నేను పది రికార్డులనుగా వివిధభారతి జనరంజని కార్యక్రమానికి రాసినా ఫలితం శూన్యంగా ఉంది.

యం. యస్. ప్రసాద్, మోదుకూరు గుంటూరు జిల్లా.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, అక్టోబరు 20:—

బంగారం తులం రూ.	620—00
వెండి 1 కిలోగ్రాం	1170—00
,, 10 గ్రాములు	12—25

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, అక్టోబర 20:—

స్టాండర్డ్ బంగారం(రెడి) రూ.	548—00
వెండి (రెడి) రూ.	1200—00
కలకత్తా—వెండి (రెడి) రూ.	1175—00

బొంబాయి సూనెగింజల మార్కెట్

ఈ రోజు ఓపెనింగు ధరలు ఇట్లా వున్నాయి:

అముదం గింజలు —	
1976 (ఏప్రిల్)	154—25
ఆవిశ గింజలు —	
1976 (ఏప్రిల్)	210—00
మిరియం (నవం)	1280—00
,, (జనవరి)	1230—00

సాంగ్లి పసుపు మార్కెట్

సాంగ్లి, అక్టోబరు 17: ఇక్కడి పసుపు మార్కెట్‌లో రేట్లు (100 కి.గ్రా.) ఇట్లా వున్నాయి:

స్పాట్	రు. 266—00
డిసెంబర్ హోపెనింగ్	రు. 281—00
అత్యధికం	రు. 281—25
అతి తక్కువ	రు. 271—00
క్లోజింగ్	రు. 271—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, అక్టోబరు 20: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ధరలు అక్టోబరు 21వ ఇట్లా వుంటాయి: అమ్మకం రూ. 10—45 కొనుగోలు 10—15.

హైదరాబాద్ సూనెగింజల మార్కెట్

హైదరాబాద్, అక్టోబరు 18: సూనెగింజల మార్కెట్టులో ఈరోజు నోపెనింగు ధరలు ఇట్లా ఉన్నాయి

ఆముదపు గింజలు	రు. 150—00
,, సూనె	రు. 34—25
,, పిట్టు	రు. 32—50
వేరుశనగ గింజలు	రు. 210—00
,, సూనె	రు. 65—00
,, పిట్టు	రు. 55—00

62 వ సర్గ

త్వంపి నాదాహ్య నాథస్య
ధన భవ్యేన తేజసా
సితేన పత్రం ధర్మజ్ఞన్!
రాతు మర్హసి శిబిపుత్ర 7

దిక్కులేని దీనుడనైన నాపట్లను నీవే దిక్కు. నీతనుశక్తిలో నన్ను తండ్రిలాగా కాపాడాలి. సర్వధర్మాలూ తెలిసిన మహాత్ముడవు. నీకు విశేషించి చెప్పవలసేది లేదు. నన్ని నరకబాధలనుంచి ఉద్ధరించు మహా!— అని అన్నాడు.

తస్య తద్వచనం శ్రుత్వా
విశ్వామిత్రో మహామతిః
పాంశుయుక్తా బహువిధా
పత్రా గిరిమహాన్ హ్యపి 8

మేనల్లుడి మాటలు విన్నాడు విశ్వామిత్రుడు. క్షణకాలం ఆలోచించాడు. 'విచారించకు' అని ఆదేశ నిచ్చాడు. దగ్గర ఉన్న తన కొడుకుల్ని చూసి యిలా అన్నాడు.

(శునశ్శేషుని ప్రతిజ్ఞన సఫలం చెయ్యగలరు విశ్వామిత్రులు. అదే అభిప్రాయం 'కుమారులు!' అనే నిశ్చయం పల్లె గ్రహించారు.)

బాలకాండం
యామినీలాల పద్మనాభస్వామి

తుల్యస్తులే పితరః పుత్రాణాం
జనయంతి శుభాన్యపి
పరలోక హితార్థాయ
తస్య కాలోగతః సాగతః 9

రోకముతో అల్పితంగ్రంథము బహుకంగానూ, ఆముష్మికంగానూ శుభకాంక్షతో కొడుకులను కంటారు. ఇప్పుడు నా నివయుడై ఆరాంటి అవసరం నైవికంగా వచ్చింది.

(విశేషించి పరలోకంలో పితరులు సుఖంగా ఉండేట్లు ఈ లోకములో కొడుకులు ప్రవర్తించాలి. ఆవశ్యకమైతే తమ ప్రాణత్యాగమైనా చెయ్యాలి.)

లయం సుమేరులో బాలః
మత్స్య శ్శరణమిచ్ఛతి
అస్య జీవితమాత్రేణ
ప్రియం కురుత పుత్రకాః 10

కుమారులారా! యీ బాలుడు నాకు అన్న బంధువైన ఋచీకముని కొడుకు. ఆపదలో చిక్కుకుని నా రక్షణ కోరుకున్నాడు. ప్రాణమిచ్చియైనా వీడి కరుణగల్గి కాపాడడం బుద్ధిమంతుల లక్షణం. కనుక నీవి ప్రాణాలు నిలబడానికి వీడ్ని పట్టి పడండి. మీరు కొడుకులు కనుక నా మేలు కోరి నేను చెప్పిన పని చెయ్యాలి.

వస్తే సుకృతకర్మాణః
సర్వే ధర్మ పరాయణాః
సజ్జనాతా సరేంద్రత్వ
త్తుష్టి మగ్నేః ప్రయుచ్ఛత 11

మీరందరూ మంచి పనులు చెసే ధర్మపర్తులు. నాకు తెలుసును. కనుక మీలో ఒకరు రాజు యజ్ఞానికి పశువుగా వెళ్లి అగ్ని హోత్రునకు మీ తనువు అర్పించి తృప్తిని కలిగించండి

నాథవంతో శుభశ్చేహ
లాజ్జ శ్చాప్నుతో భవేత్
తేనాత స్త్వర్థిశాశ్వతు
ర్మమ చాపి సుఖం భవః 12

మీరీ విధంగా చేస్తే యీ మునికి బాలుడు జీవిస్తాడు రాజు యజ్ఞం నిర్విఘ్నంగా నెరవేరుతుంది. నేనూ తృప్తులవుతాను. నా పని సుఖం అవుతుంది.

(సశేషం)

చిత్రవిచిత్రం

మంచి పుట్టిన రోజు

మన దేశానికి స్వతంత్రం తెచ్చిపెట్టిన మహాత్ముడు అక్టోబరు రెండున పుట్టాడు.

మంచిని పెంచే మనిషి రాజబాబు అక్టోబరు ఇరవైన పుట్టాడు.

సౌన్యాన్ని అందించడమే తన వృత్తిగా పెట్టుకోక, మనుష్యుల కష్టాలను తీర్చే కర్తవ్యం కూడా తనదిగా భావించడంవల్లనే, యీనాడు రాజబాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

పుట్టినప్పుడు, పరిశ్రమకొచ్చినప్పుడు తను ఎలా వుండేవాడో ఇప్పటికీ మరువని రాజబాబు, దీనులకు, పేదలకు ఉచిత రీతిలో సహాయాన్ని అందిస్తున్నాడు.

"సప్పుతూ బ్రతకాలి" అంటాడు మన సప్పురాజు.

వితరణ శీలి!

ప్రజోపయోగ కార్యాలకు, విద్యా సంస్థలను, నాటక రంగానికి, పాత కళాకారులను ధనదానంచేస్తూ, మనిషిగా... మనసున్న మనిషిగా రాజబాబు తన పదునును సార్థకం చేసుకుంటున్నాడు.

ఈ మధ్య కోరుకొండ జూనియర్ కళాశాలను, ఇటీవల స్కావంజర్స్ కాలనీ నిర్మాణానికి రాజబాబు ఘనంగా ధనం లుచ్చారు.

రాజమండ్రిలో ఆడిటోరియంకోసం హాస్యరాజు పెద్ద మొత్తాన్ని కేటాయించారు.

తెలిసి కొన్ని దానాలయితే, తెలియని దానాలో ఎన్నో చేస్తున్న రాజబాబును లక్షలాది గుండెలు దీవించకుండా వుండగలవా?

ప్రతి ఏటా తన పుట్టిన రోజు నందర్భంలో అర్హతవున్న పెద్ద మనుషులను గౌరవించే సభలాన్ని నిర్వహించి, ఆలోచన వారిని వైభవంగా సత్కరిస్తున్న సత్యాన్ని అభినందించినవారుంటారా?

ముగురికి సన్మానం!!

ఈ ఏడు శ్రీయుతులు ఇంటూరి, పి. హెచ్. నారాయణరావు, కడారు నాగభూషణం గార్లకు సన్మానం ఏర్పాటు చేశాడు మన రాజబాబు.

"నవ్వులరాజు"ను గూర్చి సరిశ్రమలోని ప్రతి వ్యక్తీ వెలిబుచ్చిన ఏకాభిప్రాయం ఏమిటన:

"ఎంత వృత్తవంగా నటించగలడో అంతకు నెయ్యింతలు వుత్తమ శీలాన్ని, సంస్కారాన్ని బడసిన మంచి మనిషి."

ఒక వ్యక్తికి జీవితంలో ఇంతకు మించిన ఖ్యాతి అవసరమా?

అందరి మంచిని అర్థించిన మనిషి పుట్టినరోజు అక్టోబరు ఇరవై కాబట్టి, "మంచి పుట్టిన రోజు" అనడం సమంజసం.

--శ్రీనివాస్.

చిత్ర సమీక్ష

జాన్ హాజిర్ హై

కత్త నటీనటులు, సాంకేతిక నిపుణులతో నల్లీ (విజయానంద్) నిర్మించిన చిత్రమిది. స్నేహం, ప్రేమ, కర్తవ్యదీక్ష ఈ చిత్ర కథకు ప్రాతిపదిక. యోగేష్— చందర్‌లు స్నేహానికి ప్రాణమిచ్చి ప్రాణ స్నేహితులు కాగా, వారి తల్లిదండ్రులు ప్రిన్సిపల్, యస్ పాల్‌లు బద్ధ శత్రువులు. ప్రిన్సిపల్ వంటి అక్రమ పర్యవసాలకు పాల్పడే యస్‌పాల్‌ను పట్టుకోడానికి పోలీస్ ఆఫీసర్ ప్రిన్సిపల్ ప్రయత్నిస్తూంటాడు. తన పనులకు ఆటంకంగా ఉన్న ప్రిన్సిపల్‌ను హత్య చేయిస్తాడు యస్‌పాల్. ఈ హత్య కారణంగా మిత్రులైన తన మిత్రుని కుటుంబం బాధను చూసి, నిధి తుడైన ఎందర్ హంతకుణ్ణి పగ తీర్చుకోడానికి పూనుకుంటాడు. ఈ చిత్రంలో ప్రధాన భూమికలు నిర్వహించిన కత్త తారలు (సేమ్‌బాబ్జువ్, నిటాషా, శేఖర్‌కపూర్‌లు కొత్త దనం లేనందా నలాకీగా, హుషారుగా నటించారు. త్రిలోక్‌కపూర్, ఇఫ్తికార్, రంజన్, పూర్ణిమాభట్, నురాల్ ప్రభృతులు ఇతర పాత్రలను పోషించారు. బైపార్టీ సమకూర్చిన సంగీతం శ్రావ్యంగా ఉంది. సుమోహన్‌నాథ్ రంగ్రూ దర్శకత్వం వహించిన ఈ రంగుల చిత్రాన్ని ఆంధ్రలో శ్రీ తిరుమల ఎంటర్ ప్రయిజెస్‌వారు విడుదల చేశారు.

-గాంధి.

35,000 ఎకరాలు ఒకే నెలలో పంపిణీ

అర్వీ, అక్టోబరు 20: ఉత్తర ప్రదేశ్‌లో భూసంస్కరణలు చట్టం క్రింద మిగులు భూమిగా ప్రకటింపబడిన భూములలో 35,000 ఎకరాల భూమిదాకా ఒక్క నెలలోగా నెలకొల్పే సంపత్తి బదిలీలు నిన్న ఇస్తున్న రాష్ట్ర భూ నిర్వహణ బృందం సమావేశంలో ప్రకటింప బడింది.

భూమి పంపిణీ పనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఈ సంక్షిప్తపు ఏర్పాటు చేసింది. ఈ సమయం అడ్డుగుండా రాష్ట్రం అంతటా భూముల పంపిణీకి 2000వ్వ పిలుపు ప్రదేశపిపోయాయులు, గ్రామస్థాయి కార్యకర్తలు నియోగింప బడతారు.

ఇల్లు కూలి పదేళ్ల బాలుని దుర్మరణం

హైదరాబాద్, అక్టోబరు 20: జియాగూడ ప్రాంతంలోని ఒక యిల్లుకూలి ఒక 10 ఏళ్ళ బాలుడు మరణించాడు.

ఇందుతో నగరంలో ఇటీవలి భారీ వర్షాల మూలంగా యిల్లు, గోడలు కూలి, ఈ నీజనులో మరణించినవారి సంఖ్య 19కి పెరిగింది.

భీమవరం మునిసిపాలిటి
టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటికి చెందిన నైర (బ్రాడ్‌కాస్టింగు సిస్టమునకు యీ దిగువ మదర్పరించిన నిడి సామానులు సప్లం నిమిత్తము తే. 31.10.75 వ తేదీ సాయంకాలము 4.00 గం. వరకు సీల్డు టెండరు మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ కమిషనర మరియు స్పెషలాఫీసరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని తీసుకొనబడును నదరు టెండర్లు అదే రోజు సాయంకాలము 4.30 గంటలకు అచట హాజరుగాయున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

1. పాత యూనిట్లు 10 బాగుచేయుట బ్యాక్ PM 15 మరియు D 10
2. క్రొత్త యూనిట్లు 10 సప్లయి చేయుట 10 walts
3. బి. పెవు హారనులు 10 సప్లయి చేయుట.
4. ట్రాన్స్‌ఫార్మర్ బాక్సులు—20 8×8×6
5. క్రొత్త బ్యాటరీలు సప్లయి— Roxy Trz—20.

(సం) కె. సత్యనారాయణ,
కమిషనరు & స్పెషలాఫీసరు యిన్‌చార్జి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రకటన

ఇందు మూలముగ తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ క్రింది ఆయకట్టు దార్లు యావన్మందికి తెలియజేయునది యేమనగా:—

కర్నూలు జిల్లాలోని తుంగభద్ర దిగువ కాలువ నీటిపారుదల సంఘ సంఘం (Irrigation Advisory Committee) తేదీ 25—9—75 న ఆదోనిలో జరుపబడిన సమావేశములోని సిఫార్సు చేరకు మరియు కర్నూలు జిల్లా తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ కలెక్టరు వారి పత్రపువు నెం: Rc/AI/1458—75 తేదీ 30.9,75 ప్రకారము ఫసలీ 1385 (అనగా రబీ సంటుకు) తేదీ 16—11—75 నుండి తేదీ 15—4—76 వరకు నీరు వదులుటకు నిర్ణయించబడినైనది.

తేదీ 16—4—76 నుంచి కాలువ పూర్తిగా మూయబడును. కాబట్టి తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ క్రింద నుండు ఆయకట్టుదార్లందరు వారి ఆరుతడి భూములకు తేది 16—11—75 నుండి నీరు తీసుకొనవలెను.

కర్నూలు సెక్షనులోని ఆరు తడిభూములకు 1—11—75 నుంచి నీరు యివ్వబడును. ఈ నదవకాశము రైతులు ఉపయోగించు కొనవలెను.

తేదీ 16—4—76 నుంచి ఆంధ్ర ప్రాంతములోని తుంగభద్ర కాలువ పూర్తిగ మూయబడును.

(పి. కృష్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్

ఐ.టి.ఐ. కాంపస్, మల్లేపల్లి, హైదరాబాద్-28. ఏ. పి.

షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల అభ్యర్థులకై ప్రకటన నెం. 3/75

